ఘనంగా ఆరోగ్య ఉత్సవాలు

నాగర్‌కర్నూల్, డిసెంబర్ 2: ప్రజా ఆరోగ్య ఉత్సవాలను సోమవారం జిల్లా మెడికల్ కళాశాలలో నిర్వహించారు. ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తయిన సందర్భంగా ఆరోగ్యది నోత్సవాన్ని నిర్వహించారు. ఈమేరకు వర్చువల్ విధానం ద్వారా సీఎం రేవం త్‌రెడ్డి రాష్ట్రవ్యాప్తంగా నర్సింగ్ కాలేజీలు ప్రారం భించిన నేపథ్యంలో ఉయ్యాలవాడ మెడికల్ కళాశాలలో ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ సంతోష్, కళాశాల ప్రిన్సిపాల్ రమాదేవి, దవాఖాన సూపరింటెం డెంట్ డాక్టర్ రఘు, వైద్య, నర్సింగ్ విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పారా మెడికల్ కోర్సులను అందుబాటులోకి తేవడంతో జిల్లా విద్యార్థులకు లాభసాటిగా ఉంటుందని, ప్రజలకు మెరు గైన వైద్యసేవలందించేందుకు ఎంతగానో తోడ్పాటు అందుతుందన్నారు. ప్రజా విజయోత్సవాల్లో భాగంగా జనరల్ దవాఖాలో ట్రాన్స్ జెండర్లకు క్లీనిక్ ఏర్పాటు చేశామని తెలిపారు.

ప్రజావాణికి 53 దరఖాస్తులు

ప్రజావాణి సమస్యలపై అధికారులు చొరవ తీసు కోవాలని కలెక్టర్ సంతోష్ సూచించారు. సోమవారం కలెక్ట రేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన బాధితుల నుంచి 53 ఫిర్యా దులను స్వీకరించారు. శాఖల వారీగా ఉన్న పెండింగ్ దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు సీతారామారావు, దేవసహాయం, డీఆర్‌డీఏ చిన్నఓబులేసు, ఏవో చంద్ర శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ ప్రజావాణికి ఎనిమిది ఫిర్యాదులు

ఫిర్యాదుదారులతో మాట్లాడుతున్న ఎస్పీ గైక్వాడ్ వైభవ్

నాగర్‌కర్నూల్, డిసెంబర్ 2 : జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఎనిమిది ఫిర్యా దులు అం దాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుం చి వచ్చిన బాధితుల ద్వారా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ ఫిర్యాదు దారులతో మాట్లాడి సమస్యలు తెలుసుకొని విన తులు స్వీకరించారు. న్యాయం చేయాలంటూ 3 ఫిర్యాదులు, భూమి పంచాయితీకి 5 ఫిర్యాదులు అందాయి.

విద్యార్థిని అదృశ్యం.. కేసు నమోదు

- *పాఠశాలలో భద్రత కరువు*
- *తనిఖీ చేసిన ఇన్‌చార్జి డీఈవో*

విద్యార్థినులతో మాట్లాడుతున్న జిల్లా ఇన్‌చార్జి డీఈవో రాజశేఖర్‌రావు

పెంట్ల వెల్లి,డిసెంబర్ 2 : మండల కేంద్రం సమీపంలోని కస్తూర్బా పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న ఓ విద్యార్థిని అదృశ్య మైన ఘటన ఆదివారం చోటు చేసుకున్నది. పాఠశాల సిబంది ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని విచారణ చేపట్టినట్లు ఎస్సై రామన్ గౌడ్ తెలిపారు.

తనిఖీ చేసిన ఇన్‌చార్జి డీఈవో

విద్యార్థిని అదృశ్య మైన ఘటనపై జిల్లా ఇన్‌చార్జి డీఈవో రాజశేఖర్‌రావు సోమవారం ఉదయం కస్తూర్బా పాఠశాలను తనిఖీ చేశారు. విద్యార్థిని అదృశ్యంపై పాఠశాల ఎస్‌వో సువర్ణ, ఉపాధ్యా యులతో పాటు, విద్యార్థినులతో విచారణ చేశారు. అనంతరం పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి విచారణ వేగవంతం చేయాలని ఎస్సై రామన్‌గౌ డ్‌కు సూచించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. ఘటనపై పూర్తినివేదిక కలెక్టర్ సంతో ష్‌కు అందజేసి పాఠశాలలో నిర్లక్ష్య ధోరణితో అవలంబించిన సిబ్బందిపై చర్యలు తీసుకుం టామన్నారు. డీఈవో వెంట డీసీడీవో శోభారాణి, ఎఫ్‌ఏవో మధుసూదన్‌రెడ్డి, స్కూల్‌కాంప్లెక్స్ హెచ్‌ఎం కురుమయ్య, యూటీఎఫ్ ఉపా ధ్యాయ సంఘం నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థినులకు భద్రత కరువు..

రాష్ట్రంలో ఫుడ్‌పాయిజన్‌తో విద్యార్థులు అస్వస్థకు గుర వుతున్న ఘటనలు ఎవుర వుతుంటే, మరోపక్క పాఠశాలలో విద్యార్థులకు భద్రత కల్పిం చడంలో కూడా అధికారులు విఫలమైయ్యారని విద్యార్థినులను తల్లిదండ్రులు బహిర్గతంగానే విమర్శిస్తున్నారు. ఇప్పటికైన ఉన్న తాధికారులు కస్తూర్బా పా ఠశాలను పర్యవేక్షించి మరోమారు ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసు కోవాలని కోరు తున్నారు.

విజువల్ పోలీసింగ్‌తో సత్ఫలితాలు

శ్రీశైలం, డిసెంబర్ 2 : శ్రీశైల మహా క్షేత్రానికి కార్తీక మాసంలో దేశం నలుమూలల నుంచి వచ్చిన యాత్రికులకు సేవలందిం చడంలో పోలీసులు అంకిత భావంతో విధులు నిర్వహించారని ఆత్మకూరు డీఎస్పీ రామాంజీనాయక్ అన్నారు. కార్తీకమాసం ముగిసిన సందర్భంగా సోమవారం పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. హోంగార్డు నుంచి డీఎస్పీ స్థాయి వరకు సుమారు 400మంది అధికారులు, సిబ్బంది సమన్వయంతో రెయింబవళ్లు విధులు నిర్వ హించినందుకు పేరు పేరున అభినందనలు తెలిపారు. ప్రధానంగా హైదరాబాద్, విజయవాడ నుంచి వచ్చే రహదారుల వెంట ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ఉన్నతాధికారుల సూచనల మేరకు విజువల్ పోలీసింగ్ ప్రణా ళికలతో మొబైల్ పెట్రోలింగ్ సత్ఫలి తాలను సాధిం చడం హర్షణీయమన్నారు. భక్తుల రద్దీ ఎక్కువగా ఉండే సున్నితమైన ప్రాంతాలను పర్యవేక్షిస్తూ ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా మాసోత్సవాలు ప్రశాంతంగా జరిపించగలి గినట్లు తెలిపారు. అదేవిధంగా స్వామిఅమ్మవార్లను దర్శించుకునేందుకు పోలీస్‌శా ఖతోపాటు ఇతర అధికారిక వీఐపీ ప్రొటోకాల్‌లో వచ్చిన అతిథులకు ఆలయ సంప్రదాయం ప్రకారం దర్శనభాగ్యం కల్పిం చడంలో సీఐ ప్రసాదరావు చేసిన సేవలను ప్రశం సించారు.

బాలుడిని స్టేట్‌హోంకు తరలింపు

తాడూరు, డిసెంబర్ 2 : మండలంలోని ఓ గ్రామంలో చిన్నారిపై అసభ్యకర ప్రవర్తనపై ఆదివారం కేసు నమో దైన విషయం తెలి సిదే. ఇందుకు సంబం ధించి సోమవారం పోక్సోచట్టం కింద కేసునమోదు కావడంతో మైనర్ బాలుడిని జూనియర్ కోర్టులో హాజరుపర్చారని ఎస్సై గురుస్వామి తెలిపారు. కోర్టు నుంచి స్టేట్ హోంకు తరలించినట్లు తెలిపారు.

BEFORE THE HON'BLE SUB REGISTRAR OF CHITS (O/o DISTRICT REGISTRAR OF REGISTRATION OF CHITS) AT : MAHABUBNAGAR ARBITRATION CLAIM PETITION NO. 287 of 2024

Between:
KAPIL CHIT (HYDERABAD) PVT, LTD, Makthal Branch, Represented by its Legal Officer Sri. M.Srinaiah.
...DISPUTANT

AND

MANISHA BASUDE & Others ...OPPONENTS No: 1 to 5

NOTICE

1. B.Manisha, W/o: Shiva Charan, Age: 26 Years, Occ: House Wife, R/o: H.No: 1-7-32, Ward-6, Bapunagar, Narayanpet Dist. Ph: 8247863810.
2. P.Shiva Charan, S/o: Laxminarayana, Age: 31 Years, Occ: Junior, R/o: H.No: 1-7-32, Ward-6, Bapunagar, Narayanpet Dist. Ph: 9951511611.
3. P.Rekhasri, W/o: Prakash Rao, Age: 33 Years, Occ: Police Constable at Narayanpet, Emp: 2249563, R/o: H.No: 1-43, Mainraod, Kotakonda, Narayanpet Dist. 790116331.
4. U.Parvathamma, W/o: Vijayaprakash, Age: 47 Years, Occ: Multi Purposes Health Supervisor (F) MPHC Devarkadra, Emp: 1741398, R/o: H.No: 4-50/17/2, Ambedkar Colony, Amrabad, Mannanur, Nagarkurnool Dist. Ph: 9951096117.
5. P.Ramulu, S/o: Keshavulu, Age: 48 Years, Occ: Attender at Zilla Praja Parishad Mahabubnagar, Emp: 1727108, R/o: H.No: 3-125, Gangapur, Mahabubnagar Dist. Ph: 970159858. ...OPPONENTS No: 1 to 5

Where as the above Disputant have filed above Arbitration case. Against you and another by Disputant in Form No. XVII, Chapter XII and Section 64 of the Chit Funds Act, 1982 & Rule 45 of the T.S. Chit Fund Rules 2008. The said case stands posted on **07-12-2024** for your appearance . You are hereby directed to appear before the above Registrar on said date at 11-00 a.m. either in person or through Advocate, in default the matter will be decided on the material available on record.

// BY ORDER OF THE SUB- REGISTRAR OF CHITS //
Counsel for Disputant
MOHAMMED.AVEZ, Advocate
H.NO:1-6-61/F, Palsab Gutta, MAHABUBNAGAR
(Cell: 9848234978).
Date: 25-11-2024

BEFORE THE HON'BLE SUB REGISTRAR OF CHITS (O/o DISTRICT REGISTRAR OF REGISTRATION OF CHITS) AT : MAHABUBNAGAR ARBITRATION CLAIM PETITION NO. 192 of 2024

Between:
KAPIL CHIT (HYDERABAD)PVT, LTD, Nagarkurnool Branch, Represented by its Legal Officer Sri.M.Srinaiah.
...DISPUTANT

AND

RANJITH KUMAR GOUD SANAM & Others
...OPPONENTS No: 1 to 4

NOTICE

1. S.Ranjith Kumar Goud, S/o: S.Sudhakar Goud, Age: 41 Years, Occ: Police Constable, Emp: 1754043, R/o: H.No: 336, Poddur, Gadwal Dist. Ph:
2. Venkatesh, S/o: Ramulu, Age: 42 Years, Occ: Police Constable PS Narva, Emp: 1704755, R/o: H.No: 1-7-37/1, Pathathota, Mahabubnagar Dist. Ph:
3. K.Krishnaiah, S/o: K.Pentaiah, Age: 41 Years, Occ: Police Constable, PS Woman Police Station, Emp: 1752506, R/o: H.No: 14-5-29/1/B, Sheshadr Nagar, Street Number-3, Mahabubnagar Dist. Ph:
4. K.Pandu, S/o: K.Kondaiah, Age: 52 Years, Occ: Asst reserve inspector at AR HQRS, Emp: 1704336, R/o: H.No: Plot No. 45, Balajinagar, Near Anjaneya Swamy Temple, Mahabubnagar Dist. Ph: ...OPPONENTS No: 1 to 4

Where as the above Disputant have filed above Arbitration case. Against you and another by Disputant in Form No. XVII, Chapter XII and Section 64 of the Chit Funds Act, 1982 & Rule 45 of the T.S. Chit Fund Rules 2008. The said case stands posted on **07-12-2024** for your appearance . You are hereby directed to appear before the above Registrar on said date at 11-00 a. m. either in person or through Advocate, in default the matter will be decided on the material available on record.

// BY ORDER OF THE SUB- REGISTRAR OF CHITS //
Counsel for Disputant
MOHAMMED.AVEZ, Advocate
H.NO:1-6-61/F, Palsab Gutta, MAHABUBNAGAR
(Cell: 9848234978).
Date: 25-11-2024

ఎయిడ్స్‌వ్యాధి వ్యాప్తికి అడ్డుకట్ట వేయాలి

కలెక్టర్ సంతోష్

ప్రతిజ్ఞ చేస్తున్న కలెక్టర్, జిల్లా అధికారులు

నాగర్‌కర్నూల్, డిసెంబర్ 2 : అవగాహనతో ఎయిడ్స్ వ్యాధి నియంత్రణకు అడ్డుకట్ట వేయవచ్చని కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా సోమవారం జిల్లా కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వ హించారు. ఈ సందర్భంగా కలెక్ట రేట్‌లో ఎయిడ్స్ నియంత్రణపై డీఎంహెచ్‌వో స్వరాజ్యలక్ష్మి ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులకు భరోసా నివ్వడం ద్వారా వారిలో ఆత్మస్థైర్యాన్ని నింపవచ్చన్నారు. ఇందుకు ప్రతిఒక్కరు కృషి చేయాలన్నారు. ఎయిడ్స్ వ్యాధి నివారణకు ప్రభుత్వం అవసరమైన అన్ని చర్యలు చేప డతుందన్నారు. ఎయిడ్స్‌పై ప్రజలకు సంపూర్ణ అవగా హన కల్పిం చడం ద్వారా వ్యాధి వ్యాప్తిని నిరోధిం చాలమన్నారు. ప్రతి ఒక్కరికి అవగాహన కలిగించాలని సూచించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ దేవస హాయం, అదనపు డీఎం హెచ్‌వో వెంకటదాసు, వైద్యులు, ఏఎన్‌ఎంలు, విద్యార్థులు, డీఎంహెచ్‌వో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

అవగాహన కలిగి ఉండాలి : జడ్జి సబిత

ఎయిడ్స్‌పై ప్రతిఒక్కరు అవగాహన కలిగి ఉండాలని జిల్లాన్యాయ సేవాధికారసంస్థ కార్యదర్శి జడ్జి సబిత సూచించారు. సోమవారం మదర్ రూరల్ డెవల ప్‌మెంట్ సంస్థ ఆధ్వర్యంలో హెచ్‌ఐవీ ఎయిడ్స్‌పై అవగా హన కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన సబిత మాట్లాడుతూ.. ఎయిడ్స్ దినోత్సవాన్ని డిసెంబర్ 1వ తేదీన నిర్వ హించుకుం టామన్నారు. హెచ్‌ఐవీ రహిత సమాజం కోసం పాటుపడుదామని, హెచ్‌ఐవీ ఉన్న వారి పట్ల వివక్ష వద్దని, సంపూర్ణంగా నాశనం చేద్దామని పిలు పునిచ్చారు.

ఎయిడ్స్‌పై ర్యాలీ..

తిమ్మాజిపేట, డిసెంబర్ 2 : మండలకేంద్రంలో ఎయిడ్స్ నివారణ దినోత్సవం సందర్భంగా సోమవారం విద్యార్థులతో ర్యాలీ నిర్వ హించారు. స్థానిక పీహెచ్‌సీ వైద్యులు, సిబ్బంది ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం జూనియర్ కళాశాలలో అవగా హన సమావేశం నిర్వహించారు. ఎయిడ్స్ సోకకుండా తీసు కోవల్సిన జాగ్రత్తలను వైద్యాధికారి ఇస్మాయిల్ వివరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అన సూయ పాల్గొన్నారు.

ఎయిడ్స్‌రహిత దేశంగా కృషి చేద్దాం

బల్మూరు, డిసెంబర్ 2 : దేశంను ఎయిడ్స్ రహిత దేశంగా ఉండేవిధంగా అందరు కృషి చేయాల్సిన అవసరం ఉందని డాక్టర్ ప్రశాంతి అన్నారు. సోమవారం ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా కళాశాల విద్యార్థులు అధ్యాపక బృందం, సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది విజ య్‌కుమార్, శ్రీనివాసులు, ఉమా, హైమవతి, ఏఎన్‌ఎంలు, ఆశ సిబ్బంది తదితరులు ఉన్నారు.

అమ్రాబాద్‌లో..

అమ్రాబాద్, డిసెంబర్ 2 : మండలంలోని మాచారం గ్రామంలో ప్రభుత్వ దవా ఖాన వైద్యులు డాక్టర్ భవి తేజ ఆధ్వర్యంలో హెచ్‌ఐవీ నివారణపై అవగా హన కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. కార్యక్రమంలో ఆశవర్కర్లు జ్యోతి, అంజమ్మ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

బండరాళ్ల బ్లాస్టింగ్‌తో జీవరాశులు కనుమరుగు

కల్వకుర్తి రూరల్, డిసెంబర్ 2 : కల్వకుర్తి పట్టణంలోని ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో శ్రీను ఎల్లికల్ కోటగుట్టతండా వాసులు విన తి అంద జేశారు. ఎల్లికల్ కోట గుట్టతండాలో పెద్దబండరాళ్లను బ్లాస్టింగ్ చేయడం వల్ల అక్కడ నివసించే జీవరా శులు చాలావరకు కనమరు గైపో యాయన్నారు. దీంతో పెద్దపెద్ద శబ్దాలతో పశువులను కూడా మేపుకో లేని విధంగా తండా ప్రజలు భయాం దోళనకు గురికావల్సి వస్తోందన్నారు. గుట్టను మొత్తంత్రవ్వి మట్టిని రాళ్లను అక్రమంగా తరలిం చుకుపోతున్నారని, దీంతో జీవసమతుల్యం అంతరించే అవకాశం ఉందని తెలిపారు. అధికారులు స్పందించి అక్రమార్కుల పైన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.



ఆర్డీవోకు వినతిని అందిస్తున్న తండా వాసులు

రుణాలు తీసుకొని దుకాణాలు తెరవలేదు

నాగర్‌కర్నూల్, డిసెంబర్ 2 : బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ ద్వారా రుణాలు పొంది దుకా ణాలు తెరవకుండా స్వా హా చేశారని జిల్లా కేంద్రానికి చెందిన సామా జిక కార్యకర్త రాజశేఖరశర్మ సోమవారం ప్రజావా ణిలో కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. పట్టణంలో మంజూ రైనరుణాల్లో కొంతమంది లబ్ధిదారుల నిధులు దుర్వినియోగమ య్యాయన్నారు. పేదబ్రాహ్మణులకు స్వయంఉపాధిని కల్పించే విధంగా గత ప్ర భుత్వం వ్యాపార, పారిశ్రామిక రంగాల్లో రాణించేలా బెస్ట్ స్కీంలో అక్రమాలు జరిగాయని, కొంతమంది ధనిక బ్రా హ్మణులు ఈ స్కీం ద్వారా రూ.లక్షలు రుణం తీసుకొని దుకాణాలు తెరవకుండానే ప్రభుత్వాన్ని మోసం చేశారని పేర్కొన్నారు. అక్రమాలపై గతంలో బ్రాహ్మణ సంక్షేమ బో ర్డు సభ్యులు జ్యోతి గోపాల్‌శర్మకు ముఖాముఖిగా ఫిర్యాదుచేయగా వెంటనే బోగస్ ఎంక్వయిరీ నిర్వహించి ఇంతవరకు చర్యలు తీసు కోలేదన్నారు. విచారణ చేసి తీసుకున్న రుణాలను రికవరీ చేయాలని ఫిర్యా దులో కోరారు.

ఫర్టిలైజర్ దుకాణాల తనిఖీ

తిమ్మాజిపేట, డిసెంబర్ 2 : మండలకేంద్రంలో ఫర్టిలైజర్ దుకా ణాలను నాగర్‌క ర్నూల్ ఏడీఏ వాసు సోమవారం తనిఖీచేశారు. ఈ సందర్భంగా పలు దుకాణాలు, అగ్రోకేంద్రాలను తనిఖీలు చేశారు. స్టాక్ వివరాలను, రికార్డులను పరి శీలించారు. ఎరు వులను పీవోఎస్ మిషన్‌ద్వారా విక్రయించాలన్నారు. ఆయన వెంట ఏవో కమల్‌కుమార్ తదితరులు ఉన్నారు.

నేడు గాయత్రి మహాయజ్ఞం

అచ్చం పేట టౌన్, డిసెంబర్ 2 : పట్టణంలోని భ్రమరాంబ ఆలయంలో గాయత్రి మహాయజ్ఞం నిర్వహిస్తున్నట్లు ఏకాదశి పారాయణ సేవా సమితి కన్వీనర్ కొత్త విజయకుమార్ ఓ ప్రకటనలో తెలిపారు. ఉత్తరాఖండ్ రాష్ట్రంలోని హరిద్వార్ నుంచి అఖిలవిశ్వ గాయత్రి పరివార్ శాంతికుంజ్ వారి ఆధ్వర్యంలో యజ్ఞం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పాల్గొనేవారికి ఉచితంగా సామగ్రిని అంద జేస్తామన్నారు.

ఆలయ ప్రాంగణంలో బోర్‌వెల్

ఊర్కొండ, డిసెంబర్ 2 : మండలంలోని పబ్బతి ఆంజనేయ స్వామి ఆలయ ప్రాంగణంలో ఊర్కొండ పేటకు చెందిన యాదయ్యగౌడ్ సొంతంగా సోమవారం బోర్ వెల్ వేయించారు. కార్యక్రమంలో ఆలయ ఈవో సత్య చంద్రారెడ్డి, రాజారాం గౌడ్‌పాల్గొన్నారు.

ఐకేపీ కార్యాలయం తనిఖీ

బిజినేపల్లి, డిసెంబర్ 2 : మండల కేంద్రంలోని మహిళాసమాఖ్య కార్యాలయాన్ని సోమవారం డీపీఎం శ్రీనివాసులు తనిఖీ చేసి మాట్లాడారు. మహిళా గ్రూపులకు సంబంధించి స్త్రీనిధి, ఇతర రుణాలకు సంబంధించి గ్రౌండింగ్, ఆన్‌లైన్ వివరాలను తనిఖీ చేశారు. అనంతరం పలు రకాల రికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో ఏపీఎం రజిత సిబ్బంది ఉన్నారు.

నేడు దివ్యాంగుల దినోత్సవం

అచ్చంపేట, డిసెంబర్ 2 : సాయిగార్డెన్‌లో నేడు దివ్యాంగుల దినోత్సవం నిర్వహి స్తామని సంఘం జాతీయవేదిక ఇండియా జిల్లా అధ్యక్షుడు రాజశేఖర్ ఓ ప్రకటనలో తెలిపారు. స్త్రీశిశు దివ్యాంగుల సంక్షేమ శాఖ జిల్లాఅధికారి రాజేశ్వరి ఆధ్వర్యంలో నిర్వహణకు ఏర్పాట్లు చేశామన్నారు. ముఖ్యఅతిథులుగా కలెక్టర్ సంతోష్ హాజరు కానున్నారని ఆయన తెలిపారు.

రుణమాఫీకి బ్యాంక్‌కు వెళ్లిన రైతులకు నిరాశ

రైతులఖాతాలో డబ్బులు జమచేయని వైనం

ఎస్‌బీఐలో రుణమాఫీపై ఆరాతీస్తున్న రైతులు

అచ్చంపేట రూరల్, డిసెంబర్ 2 : కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు 4వ విడుతలో రూ.2ల క్షలలోపు అప్పు ఉన్నా రైతులకు రుణమాఫీ చేస్తున్నట్లు రైతు సంబురాల్లో సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించినా కార్యరూపం దాల్చలేదు. సోమవారం పట్టణంలోని స్టేట్ బ్యాంక్‌ఆఫ్ ఇండియా, సంగమేశ్వర గ్రామీణ బ్యాంక్, యూనియన్ బ్యాంకులకు రైతులు వచ్చి వ్యవసాయ శాఖ ద్వారా తమ పేర్లు లిస్టులో వచ్చాయని సంబంధిత అధికారులను కలిసి రైతులు ఆరా తీస్తున్నారు. ఆధార్‌కార్డు, భూమిపట్టాదారు పాసుపుస్తకం, అకౌంట్ నెంబర్లు చెక్‌చేసి రైతు ఖా తాలో డబ్బులు కాలేదని తెలియ జేయడంతో నిరాశగా ఇంటి ముఖం పట్టారు. ఈ విషయమై ఎస్‌బీఐ బ్యాంక్ అచ్చంపేట బ్యాంచ్ మేనేజర్ బాషా వివరణ కోరగా ప్రభుత్వం నుంచి రైతుల ఖాతాలో రుణమాఫీ డబ్బులు జమకాలేదని తమకు వ్యవసాయ శాఖ నుంచి అర్హులజాబితా అందలేదన్నారు.

సంగమేశ్వర గ్రామీణ వికాస్ బ్యాంక్ ఎదుట అటుఇటు తిరుగుతున్న రైతులు

ఆశ కార్యకర్తల పెండింగ్ బిల్లులు చెల్లించాలని ధర్నా

పెంట్లవెల్లిలో దవాఖాన ఎదుట ధర్నా చేస్తున్న ఆశ కార్యకర్తలు

పెంట్లవెల్లి, డిసెంబర్ 2 : ఆశ వర్కర్లకు రావల్సిన లెప్రసి, పల్స్ పోలియో పెండింగ్ బిల్లులు చెల్లించాలని డిమాండ్‌చేస్తూ సోమవారం సీఐటీయూ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ప్రభుత్వ దవా ఖాన ఎదుట ఆశ కార్యకర్తలు ధర్నా నిర్వహించారు. అనంతరం పీహెచ్‌సీ వైద్యాధికారి రోహిత్‌కు వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అంద జేశారు. ఈ సందర్భంగా జిల్లా సీఐటీయూ ఉపాధ్యక్షుడు ఈశ్వర్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ఆశ కార్యకర్తల సమస్యలను పరిష్కరి స్తామని హామీ ఇచ్చి పట్టిం చుకోవడం లేదని ఆయన మండిపడ్డారు. కార్యక్రమంలో ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మెడికల్ ఆఫీసర్‌కు వినతి

కల్వకుర్తి రూరల్, డిసెంబర్ 2 : గత రెండేం డ్లుగా పెండింగ్‌లో ఉన్న లెప్రసీ పల్స్ పోలియో సర్వేల డబ్బులను వెంటనే ఆశవర్కర్‌లకు అందించాలని కోరుతూ సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు ఆధ్వర్యంలో తోటపల్లి పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ జ్యోతికి సోమవారం విన తిపత్రాన్ని అంద జేశారు. ఇపుడు మళ్లీ కొత్తగా లెప్రసీ సర్వే చేయమని చెప్పడం సరైంది కాదన్నారు. కార్యక్రమంలో సుభద్ర, మంజుల, పద్మజ, సునిత, నిర్మల, నాగమణి, హుసేనమ్మ ఉన్నారు.

బిల్లులు చెల్లించాలి..

నాగర్‌కర్నూల్ రూరల్, డిసెంబరు 2 : రాష్ట్ర వ్యాప్తంగా డిసెంబరు 2 నుంచి అన్ని జిల్లాలో సర్వే చేయాలని ఆశలకు జిల్లా అధికారులు ట్రైనింగ్‌ను ప్రారం భించారు. ఈ నిర్ణయాన్ని ప్రభుత్వం తక్షణ ఆపాలని పల్స్ పోలియో సర్వే పెండింగ్ డబ్బులు చెల్లించిన తర్వాతనే కొత్త సర్వేలు చేయించాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యా ధికారిని స్వరాజ్యలక్ష్మికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు వర్ధం పర్వ తాలు, జిల్లా కోశాధికారి కొంపల్లి అశోక్ పాల్గొన్నారు.

మెడికల్ ఆఫీసర్‌కు వినతిని అందజేస్తున్న ఆశలు

పశువులకు ఖనిజలవణ మిశ్రమాన్ని అందించాలి

- **జిల్లా పశుసంవర్ధక అధికారి రమేశ్**

కల్వకుర్తి రూరల్, డిసెంబర్ 2 : పశువులకు ఖనిజలవణ మిశ్రమాలను అందించాలని జిల్లాప శుసంవర్ధకఅధికారి జీవీ రమేశ్ అన్నారు. సోమవారం మండలంలోని తాండ్రలో పీవీ నర్సింహారావు పశువైద్య విశ్వవిద్యాలయం, పశువైద్యకళాశాల జిల్లా పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో వైద్యశిబి రం నిర్వ హించారు. కార్యక్రమంలో ఎన్‌ఎ ఎస్ ఇన్‌చార్జి రమణ, కేసీఎస్ రెడ్డిలు విజయడైరీ డీడీ ధన్‌రాజ్, ఉన్నారు.

వెల్దండలో..

వెల్దండ, డిసెంబర్ 2 : ఖనిజ లోపాల నుంచి పశుసంపదను కాపాడుకుందామని జిల్లా పశు సంవర్ధకశాఖఅధికారి జీవీ రమేశ్ అన్నారు. సోమవారం మండలంలో కొట్ర, తిమ్మినోనిపల్లిలో పశువైద్యశిబిరాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆచార్యులు డా క్టర్ కేసీఎ స్‌రెడ్డి, ఎన్‌ఎస్‌ఎస్ ఇన్‌చార్జి ఉన్నారు.

వెల్దండ : తిమ్మినోనిపల్లిలో మందులను పంపిణీ చేస్తున్న జేడీ రమేశ్

మెగా పశువైద్య శిబిరం

చార కొండ, డిసెంబర్ 2 : మండలంలోని జూపల్లిలో పీవీ నర సింహారావు పశువైద్య యూనివర్శిటీ, పశుసంవర్ధక వైద్యశాఖ ఆధ్వర్యంలో మెగా పశువైద్య శిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో మండల వైద్యాధికారి శివకుమార్, వీఎల్‌వో షేక్ మదర్ తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ భవన నిర్మాణానికి భూమిపూజ

భవన నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే

లింగాల, డిసెంబర్ 2 : అంగన్‌వాడీ కేంద్రాలబలో పేతానికి ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే వంశీకృష్ణ అన్నారు. సోమవారం సూరాపూర్, మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో అంగన్‌వాడీ పక్కాభవనాల నిర్మాణాలకు భూమిపూజ చేశారు. మండలకేంద్రంలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో నెల కొన్నసమస్యలపై వివరించారు. మారుతి అనారోగ్యంతో బాధడుతున్న విషయాన్ని తెలుసుకున్న ఎమ్మెల్యే చికిత్స కోసం రూ.5లక్షల ఎల్ వోసీచెక్కును బాధితుడి తల్లి రుక్మిణమ్మకు అందజేశారు. ఈ సందర్భంగా భగవాన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇరుముడి కార్యక్రమంలో పాల్గొని పూజలు చేశారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు శ్రీనివా స్‌రావు, పాల్గొన్నారు.

కేఎల్‌ఐ కాల్వ గూనలకు గడ్డపార తూట్లు

- **బాధ్యులపై చర్యలు తీసుకోవాలని రైతుల డిమాండ్**

వెల్దండ, డిసెంబర్ 2 : మండలంలోని చొక్కన్నపల్లి సమీపంలో కేఎల్‌ఐ డీ-82 కాల్వకు గుర్తు తెలియని వ్యక్తులు గడ్డపారతో తూట్లు పొడిచారు. గుర్తు తెలియని వ్యక్తులు కాల్వ గూడా దిగువకు నీళ్లు వెళ్లకుండా గడ్డపారలతో తూట్లు పొడిచారు. దీంతో సాగునీళ్లు వృథాగా పోతున్నాయని రైతులు ఆరో పించారు. ఎలాంటి అనుమతి లేకుండా చట్టవిరుద్ధంగా గూనలను ధ్వంసం చేసిన దుండగులను గుర్తించి కఠినంగా శిక్షించాలని రైతులు డిమాండ్ చేశారు. ఇరిగేషన్ అధికారులకు ఫిర్యాదు చేశామని తెలిపారు.

అయ్యప్ప భక్తులకు అన్నదానం

అచ్చం పేట టౌన్, డిసెంబర్ 2 : దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని అయ్యప్పసేవా సమితి అధ్యక్షుడు మహేశ్‌ఆచారి అన్నారు. సోమవారం నూతనంగా నిర్మించిన అయ్యప్ప ఆలయ ప్రాంగణంలో స్వాములకు అన్నదాన కార్యక్రమంలో పాల్గొని మాట్లా డారు.

జనాభ ప్రాతిపదికన రిజర్వేషన్లు పొందుదాం

తిమ్మాజిపేట, డిసెంబర్ 2 : వర్గీకరణ కోసం 30 ఏండ్లు శాంతియుతంగా పోరాటం చేశారు. దాని ఫలాలను పొందే సమయంలో జనాభ ప్రాతిపదికన రిజ ర్వే షన్లను పొందుతామని దళిత సంఘం నాయకులు అన్నారు. సోమవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మండల బీఆర్‌ఎస్ అధ్యక్షుడు జోగుప్రదీప్, నాయకులు మాట్లా డారు. సింహగర్జన సభకు కాంగ్రెస్ ఎమ్మెల్యే, ఎంపీలు హాజరయ్యారని ఇది శోచనీయమన్నారు. నేడు మాదిగల ముఖ్యనాయకుల సమావేశం నిర్వహిస్తున్నామని హాజరుకావాలని కోరారు. సమా వేశంలో వెంకటయ్య, దేవస్వామి, స్వామి పాల్గొన్నారు.

కాలువ పనులకు మరమ్మతులు

చారకొండ, డిసెంబర్ 2 : మండలంలోని చారకొండ పెద్దచెరువు ఆయకట్టు కింద ఉన్న వ్యవసాయ పొలాలకు నీటి విడుదల కోసం రైతులు కాలువ పనులకు జేసీబీ సహకారంతో సోమవారం మరమ్మతులు చేపట్టారు. చెరు వులో నీటిని విడుదల చేస్తే దాదాపు 200 ఎకరాల వరకు ఆరుతడి పంటసాగు చేసు కోవ డానికి వీలుగా ఉంటుందని రైతులు చెప్పారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ వెంక టేగౌడ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బలరాంగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడాసామగ్రి వితరణ

బల్మూరు, డిసెంబర్ 2 : మండలంలోని కొండనాగుల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో క్లాస్‌మేట్ క్లబ్ అధ్వర్యంలో క్రీడా సామగ్రిని రూ.2200 ఇవ్వడం జరి గిందని కమిటీ సభ్యులు సోమవారం తెలిపారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని కోరారు. కార్య క్రమంలో ఎంఈవో విష్ణుమూర్తి, క్లబ్ సభ్యులు పరమేశ్వర్, ప్రసాద్ ఉన్నారు.

ఉమామహేశ్వరంలో ఎమ్మెల్యే పూజలు

అచ్చం పేట, డిసెంబర్ 2 : నల్లమలలోని ఉమామహేశ్వర క్షేత్రాన్ని సోమవారం నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే రాజేశ్‌రెడ్డి దంపతులు సందర్శించారు. ఆలయ చైర్మన్ మాధవ రెడ్డి, ఈవో శ్రీనివాసరా వులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా స్వామివారికి అభిషేకం, అమ్మవారికి కుంకుమార్చన పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో డైరెక్టర్ పవన్ పాల్గొన్నారు.

సీసీ కెమెరాలకు రూ.లక్ష విరాళం

చార కొండ, డిసెంబర్ 2 : మండల కేంద్రంలో సీసీ కెమెరాలు ఏర్పాటుకు వివిధ వ్యాపారస్తులు, గ్రామీణ వైద్యులు కలిసి రూ.లక్ష 7 వేలు నగదును సోమవారం ఎస్సై శంషుద్దీన్‌కు అందజేశారు. కార్యక్రమంలో రమేశ్, పరమేశ్, కుక డాలశ్రీను, అశోక్, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

వంటకాలపై అవగాహన

బిజినేపల్లి, డిసెంబర్ 2 : మండలంలోని పాలెంలో జెడ్పీ పాఠశాలలో కూరగాయలు, పండ్లు, ఆకు కూరల రకాలు, ఆకారాల తయారీపై సోమవారం అవగాహన కల్పిస్తూ ప్రదర్శన ఇచ్చారు. కాగా ఈ కార్యక్రమాన్ని స్థానిక ఇన్‌చార్జి ఎంఈవో రఘునందన్‌శర్మ సందర్శించి పరి శీలించారు. కార్యక్రమంలో కృష్ణయ్య, పూర్ణచంద్రకళ, గాయత్రి, రాజ్ ఉన్నారు.

చినుకుపూలు పుస్తకం ఆవిష్కరణ

కొల్లా పుర్ రూరల్, డిసెంబర్ 2 : నియోజకవర్గ కేంద్రంలో కవి రచయిత గుడేలిశ్రీను రచించిన చినుకుపూలు పుస్తకాన్ని సోమవారం రాణి ఇందిరా దేవి ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో పతాంజలి యోగా అధ్యక్షుడు అర్జున్‌గౌడ్ ఆవిష్కరించారు. ఉపాధ్యాయుడు నారాయణ , ఎండీ బషీర్, సురేందర్ గౌడ్ నారాయణ, లోకేష్, సూర్య, శేఖర్, అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

గైరాన్ భూములను ధరణిలో నమోదుచేయాలి

నాగర్‌కర్నూల్, డిసెంబర్ 2 : కమిటీని ఏర్పాటు చేసి గైరాన్ భూములను ధరణిలో నమోదు చేయాలని కలెక్టర్‌కు కేవీపీఎస్ ఆధ్వర్యంలో విన్నవించారు. ఈ సందర్భంగా సోమవారం ప్రజావా ణిలో కలెక్టర్‌కు కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు కాశన్న విన తిపత్రం అంద జేశారు. పెండింగ్ ఉన్న భూములకు సంబంధించి దళితులకు పట్టాలు ఇవ్వాలని, గత ఇందిరమ్మ ప్రభుత్వంలో దళితులకు బడుగు బల హీన వర్గాలకు గైరాన్ భూములకు పట్టాలు పంపిణీ చేశారన్నారు. నేటికీ కొంతమంది రైతుల భూములను ధరణిలో నమోదు కాలేదన్నారు. ఆన్‌లైన్‌లో ఎక్కించకపోవడంతో ప్రభుత్వం నుంచి ఎలాంటి లబ్ధి చేకూరడం లేదన్నారు. ఇప్పటికైనా స్పందించి ధర ణిలో ఆన్‌లైన్ చేయాలని కోరారు. కార్యక్రమంలో మన్యం, రాములు పాల్గొన్నారు.

అటవీసిబ్బంది అగ్నిప్రమాదాలపై అవగాహన

కొల్లాపూర్ రూరల్, డిసెంబర్ 2 : టింబర్‌డిపోలో అటవీ సిబ్బందికి అడవుల్లో అగ్నిప్రమాదాల వాటి నివారణపై సమావేశం ఏర్పాటు చేశారు. సోమవారం ఫారెస్టురేంజర్ ఆఫీసర్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ముక్కిడి గుండం, మొలచింతలపల్లి, నార్లాపూర్, గేమ్యానాయక్‌తండా, ఎల్లూరు, అమర గిరి, సోమ శిల, ఎత్తం గ్రామాల్లో ప్రజలకు అవగాహన కార్యక్రమం చేపట్టనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ముజీబ్‌ఘోరి, కాశన్న, పాల్గొన్నారు.

కమిటీలపేరుతో కాలయాపన చేస్తే ఊరుకోం

చారకొండ, డిసెంబర్ 2 : ఎస్సీ వర్గీకరణకు సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును అమలు చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి అసెంబ్లీ సాక్షిగా ప్రకటించి నేడు కమిటీల పేరుతో కాల యాపన చేస్తున్నారని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నేత చింత బాబు, జిల్లా ఇన్ ఛార్జి యాదగిరి అన్నారు. సోమవారం మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన సమా వేశంలో మాట్లా డారు.కార్యక్రమంలో మండల నాయకులు విజయ్, కృష్ణయ్య, కొండల్ తదితరులు పాల్గొన్నారు.

మైనార్టీలకు సీఎం ఉన్నతవిద్యా పథకం

నాగర్‌కర్నూల్ రూరల్, డిసెంబర్ 2 : రాష్ట్ర మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 2024 సంవత్సరానికి విదేశాల్లో ఉన్నత విద్యను అభ్య సించే మైనార్టీ విద్యార్థులు సీఎం విదేశీ ఉన్నత విద్యా పథకానికి దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖాధికారి కోరారు. డిగ్రీలో 60శాతం మార్కులు ఉండి పోస్టు గ్రాడ్యుయేట్ విద్యన భ్య సించదలచని వారు పీజీలో60శాతం మార్కులు ఉండి పీహెచ్‌డీ చేయాలనుకునే వారు మాత్రమే ఈ పథకానికి అర్హులు. పథకం ద్వారా లబ్ధిపొందగోరే విద్యార్థులు పాల్ సీజన్ 2024 వరకు ఎంపిక చేయబడిన విదేశీ యూనివర్సిటీలో అడ్మిషన్ పొంది ఉండాలని పేర్కొన్నారు. ధృవపత్రాలతో ఆన్‌లైన్ పోర్టల్‌లో దరఖాస్తులకు 01.12.2024-31.12.2024 సాయంత్రం 5గంటల లోపు దర ఖాస్తు చేసు కోవలన్నారు.

జిల్లాలో సదరం క్యాంప్ తేదీలు ఖరారు

నాగర్‌కర్నూల్ రూరల్, డిసెంబరు 2 : జిల్లాలోని వికలత్వం గల వారు జిల్లాలో నిర్వహించే సదరం క్యాంపులకు నేడు ఉదయం 10:45గంటల నుంచి మీ సేవ కేంద్రాల్లో స్లాట్స్ బుక్స్ చేసుకుని బుకింగ్ తేదీ ప్రకారం సదరం క్యాంపులకు హాజరుకావాలని డీఆర్‌డీవో ఓ ప్రకటనలో తెలిపారు. లోకో మోటారు, ఆర్థో పెడిక్ డిసెంబరు 6, 13, 20, 27 తేదీల్లో, వినికిడి లోపం ఉన్న వారు డిసెంబర్ 9, 16 తేదీల్లో, అంధత్వం లోపం ఉన్న వారు డిసెంబర్ 9,30 తేదీల్లో, మాన సిక వికలత్వం గల వారు డిసెంబరు 11, 18 తేదీల్లో హాజరు కావాలని కోరారు.

గర్భిణీకి రక్తదానం

నాగర్‌కర్నూల్ రూరల్, డిసెంబర్ 2 : జిల్లా కేంద్రానికి చెందిన స్వప్న డెలివరీ కోసం పాలమూరు జిల్లా ప్రభుత్వ దవా ఖానలో అడ్మిట్ అయ్యారు. రక్త హీనత వలన బాధపడడంతో ఓ పాజిటివ్ బ్లడ్ ఎక్కించాలని కుటుంబ సభ్యులకు తెలిపారు. బ్లడ్ దొరకక పోవడంతో కుటుంబ సభ్యులు యువశక్తి ఫౌండేషన్‌ను ఆశ్రయిం చడంతో స్పందించిన యువశక్తికి ఫౌండేషన్ మెంబరు శివకుమార్ గర్భిణీకి రక్తదానం చేశారు. బ్లడ్ అవసరం ఉన్నప్పుడు స్వచ్ఛందంగా రక్తదానం చేయ డానికి ముందుకు రావాలని కోరారు.